క్లుప్తంగా

అవినీతిపై విచారణ జరిపించాలి



వర్ని: గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ, బిల్లుల చెల్లింపుల్లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని మోస్రా మండల కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం మోస్రా తహసీల్దార్, ఎంపీడీవోకు వినతిపత్రాన్ని అందజేశారు. అక్రమాలపై అధికారులు విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ తిరుగుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఎంఎల్‌హెచ్‌పీ సంతోష్, ఉదయ్, ఏఎన్‌ఎంలు జమున, నాగలత, పద్మ, భూలక్ష్మీ, ఎలిజిబెత్ తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



రుద్రూర్: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని బీజేపీ ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ నాగం సాయిలు అన్నారు. వెంటనే హామీలను అమలు చేయాలంటూ శుక్రవారం వారు కోటగిరి తహసీల్దార్ గంగాధర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు బీజేపీ మండల అధ్యక్షుడు ఎముల నవీన్, ప్రధాన కార్యదర్శి సాయికుమార్‌గౌడ్, మహిళ మోర్చా శ్యామల, నాయకులు రవి, దుబాస్ మహేష్, గంగాధర్, భాస్కర్, రోషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేసెక్టమి శిబిరాన్ని విజయవంతం చేయండి



ఆర్మూర్: ఆర్మూర్ డివిజన్ పరిధిలో నిర్వహించనున్న వేసెక్టమీ శిబిరాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్ సూచించారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వేసక్టమి పక్షోత్సవాల్లో భాగంగా డివిజన్ స్థాయి అవగాహన సదస్సును ఆర్మూర్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 23న మోర్తాడ్ ప్రభుత్వ ఆస్పత్రిలో వేసక్టమి క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఆశ కార్యకర్త, ఏఎన్ఎం అర్హులైన దంపతుల జాబితాను సిద్ధం చేసి వారికి సరిపోయే తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పించాలన్నారు. మరిన్న వివరాల కోసం 9951553935, 9948725136 ను సంప్రదించాలన్నారు. సీహెచ్‌వో కృష్ణ మూర్తి, సబ్‌యూనిట్ అధికారి సాయి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి



బోధన్‌టౌన్(బోధన: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఇందూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ పాల్గొని, మాట్లాడారు. త్రిబుల్ రైడింగ్ చేయరాదని, మద్యం తాగి వాహనం నడపరాదని హెచ్చరించారు. ఎంవీఐ శ్రీనివాస్, పట్టణ సీఐ వెంకట నా రాయణ, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, పాఠశాల కరస్పాండెంట్ కోడాలి శ్రీనివాస్, వి ద్యార్థులు ఉన్నారు.

మొరం టిప్పర్లకు జరిమానా

నవీపేట: అక్రమంగా మొరం తరలిస్తూ పట్టుబడిన రెండు టిప్పర్లకు జరిమానా విధించినట్లు తహసీల్దార్ వెంకటరమణ, ఎస్సై వినయ్ శుక్రవారం తెలిపారు. మొరం అక్రమ రవాణాపై ఫిర్యాదు అందడంతో రెండు రోజుల క్రితం నవీపేట శివారులో రెండు టిప్పర్లను పట్టుకున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూ.15 వేల చొప్పున రెండు టిప్పర్లకు జరిమానా విధించినట్లు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి



రెంజల్‌లోని కోదండ రామాలయంలో..



చాట్‌పల్లి శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో..



దొంకేశ్వర్ రామాలయంలో..



ఆర్మూర్‌లోని నవనాథ సిద్దుల గుట్టపై అన్నదానం



వన్నెల్(బి)లో కుంకుమార్చన చేస్తున్న భక్తులు

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శుక్రవారం ప్రజలు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని వైష్ణవ ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చి, ఉత్తర ద్వారం ద్వార స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరారు. అంతకుముందు అర్చకులు ఆలయాల్లోని మూలవిరాట్లను ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవ విగ్రహాలను సైతం ప్రత్యేక అలంకరణ చేసి, పూజలు నిర్వహించారు. అలాగే వేంకటేశ్వర, శ్రీరామ, లక్ష్మీనారాయణస్వామి వార్ల ఆలయాల్లోకుంకుమార్చనలు,అభిషేకాలు, హోమాలు, పల్లకీసేవ కార్యక్రమాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. పలువురు దాతలు భక్తులకు ప్రసాదం, అన్నదానం వితరణ చేశారు.



ఆర్మూర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో ఉత్తర ద్వారం గుండా ప్రవేశిస్తున్న భక్తులు



ఆర్మూర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రెంజల్‌లో సీతారాముల వారి ముగ్గు



అపురూప వేంకటేశ్వరాలయంలో..



మోస్రా రామాలయంలో..



నవీపేటలోని వేంకటేశ్వరాలయంలో..

విద్యాసంస్థల్లో ఘనంగా సంక్రాంతి సంబురాలు



ఉప్లూర్ ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలు



తొండాకూర్ ఎస్ఎస్‌వీ పాఠశాలలో..



బాల్కొండలోని వేంకటేశ్వర పాఠశాలలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థల్లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పాఠశాలు, కళాశాలల్లో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు పతంగుల పోటీలు నిర్వహించారు. పాఠశాలల ఆవరణల్లో బాలికలు వివిధ రంగులతో వేసిన ముగ్గులు ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు గాలిపటాలు పంపిణీ చేశారు. ముగ్గులు, పతంగుల పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అంతకుముందు పాఠశాలల ఆవరణల్లో బోగి మంటలు వేశారు. అనంతరం సంక్రాంతి వేడులను ఉత్సాహంగా నిర్వహించారు.



నలంద హైస్కూల్‌లో పతంగుల పోటీలు



క్షత్రియ ఇంజినీరింగ్ కళాశాలలో భోగీ మంటలు వేస్తున్న విద్యార్థులు



జానకంపేట ప్రభుత్వ పాఠశాలలో..



పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో..



నందిపేటలోని నియో లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో..



ఆర్మూర్‌లోని లోటస్ స్కూల్‌లో..

‘అపార్’ వందశాతం పూర్తిచేయాలి

- డీఈవో అశోక్



సమావేశంలో మాట్లాడుతున్న డీఈవో అశోక్

బోధన్: ప్రతి విద్యార్థి అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) నమోదును ఈ నెల 25లోపు 100శాతం పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ఆదేశించారు. పట్టణంలోని విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం బోధన్ మండల, పట్టణ ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలల ప్రతినిధులు, హెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. విద్యార్థుల తల్లిదండ్రుల అంగీకార పత్రంతోపాటు ఆధార్‌కార్డులో, పాఠశాల రికార్డులో వివరాలు సరిచూసుకుని అపార్ సంఖ్యను నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలున్నాయని పేర్కొన్నారు. అపార్ నమోదులో పొరుగు రాష్ట్రాల కంటే వెనుకబడి ఉన్నామని, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పూర్తి చేయించాలని సూచించారు. ఎంఈవో నాగయ్య, సీఆర్‌పీలు విజయ్, రేఖ, శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



కోటగిరిలో విద్యార్థుల నాటిక ప్రదర్శన

రుద్రూర్: కోటగిరి హైస్కూల్‌ను శుక్రవారం డీఈవో అశోక్ తనిఖీ చేశారు. అనంతరం పాఠశాలలో ఆయన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన శ్రీ రామాయణ దృశ్య రూప కావ్యాన్ని వీక్షించారు. ఈసందర్భంగా విద్యార్థులను డీఈవో అభినందించారు. ఎంఈవోలు శ్రీనివాస్‌రావ్, లోల శంకర్, పీఆర్టీయూ ప్రతినిధులు బర్ల సాయిలు, ఉదయచందర్, శానం సాయిలు, గంగారాజు, సుధీర్, రవిందర్ పాల్గొన్నారు.

ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని విజయసాయి ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రాండ్ పేరెంట్స్ డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగన్ గురూజీ హాజరై తన సందేశాన్ని అందించారు. అనంతరం విద్యార్థుల తల్లి దండ్రులను, తాతా నానమ్మలను సన్మానించారు. ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, మేనేజర్ ఐనంపుడి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

వెండితెర | తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 10.40 పుష్ప-2(తెలుగు)-6.15
స్క్రీన్-2 –	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.30 11.00 2.30 6.00 9.30
స్క్రీన్-3–	గేమ్ ఛేంజర్(తెలుగు)- 8.15 11.45 3.15 6.45 10.15
స్క్రీన్-4	గేమ్ ఛేంజర్(తెలుగు)- 7.00 10.30 2.00 5.30 9.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.15 10.35 2.15 5.45 9.15
స్క్రీన్-2	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 6.15 9.50
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)-7.45 11.15 2.45 6.15 9.50

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	గేమ్ ఛేంజర్(తెలుగు)-4.30 8.00 11.30 3.00 6.30 10.00
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్(తెలుగు)- 5.30 9.00 12.30 4.00 7.30 11.00
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 5.10 8.40 12.10 3.40 7.10 10.40
స్క్రీన్ -4	గేమ్ ఛేంజర్(తెలుగు)- 4.00 7.30 11.00 2.30 10.25 పుష్ప-2(తెలుగు) - 6.00
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు) - 11.00 2.00 6.00 10.00
దేవి	గేమ్‌ఛేంజర్(తెలుగు)-11.00 2.00 6.00 10.00
నటరాజ్	గేమ్ ఛేంజర్(హిందీ)-11.00 2.00 6.00 10.00
విజయ్	పుష్ప-2 (తెలుగు)-10.30 2.15 6.10 10.05

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,600	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	73,445		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

సంక్షిప్తం

క్రీడాదుస్తుల వితరణ



కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాపూర్ వాలీబాల్ క్రీడాకారులకు శుక్రవారం స్థానిక దాత నల్ల గంగాధర్ క్రీడాదుస్తులను వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

హిందీపై పట్టు సాధించాలి

డొంకేశ్వర్(ఆర్మూర్): హిందీ భాష చాల సాంకేతికతతో కూడుకున్నదని, దీనిపై విద్యార్థులు పట్టు సాధించాలని డొంకేశ్వర్ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం సురేశ్ కుమార్ సూచించారు. పాఠశాలలో శుక్రవారం విశ్వ హిందీ దివస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చిత్ర లేఖనం, ఉపన్యాస, కవితల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.

శబరిమలకు తరలిన స్వాములు

పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లి అనంత ఆంజనేయస్వామి ఆలయంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన మాలధారులు శుక్రవారం శబరిమల యాత్రకు తరలివెళ్లారు.ఈసందర్భంగా ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడితో యాత్రకు బయలుదేరి వెళ్లారు.

డొంకేశ్వర్ బీజేపీ అధ్యక్షుడిగా చిన్నారెడ్డి



డొంకేశ్వర్(ఆర్మూర్): మండల బీజేపీ నూతన అధ్యక్షుడిగా గాదేపల్లికి చెందిన మగ్గిడి చిన్నారెడ్డి నియామకం అయ్యారు. ఈమేరకు శుక్రవారం రాత్రి జిల్లా ఎన్నికల అధికారి కాసం వెంకటేశ్వర్లు ప్రకటన ఒక ప్రకటన విడుదల చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నందిపేట్(ఆర్మూర్): మండలంలోని కుద్వాన్‌పూర్ గ్రామంలో పలు బాధిత కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మండల అధ్యక్షుడు మంద మహిపాల్, బైండ్ల ప్రశాంత్, నంగిగంగాదర్, గుండు హరిష్, దమ్మాయి శీను, తుక్కన్న, తోట మహేష్, దర్మన్న, చిరంజీవి, మసూద్, నజీర్ ఉన్నారు.

అట్టహాసంగా ఫుడ్ ఫెస్టివల్



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో శుక్రవారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా వివిధ రకాల ఆహార పదార్థాలను విద్యార్థులు ప్రదర్శించారు. కరస్పాండెంట్ బండి రామాగౌడ్, హెచ్ఎం రాజేశ్వర్, డైరక్టర్ మాధురి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



మోర్తాడ్: మండలంలోని శెట్‌పల్లి కేంద్రంగా పనిచేస్తున్న కరుణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను శుక్రవారం ఎంపీడీవో తిరుమల ఆవిష్కరించారు. కార్యదర్శులు అజయ్, లక్ష్మి దుర్గ, కంప్యూటర్ ఆపరేటర్ నవీన్ పాల్గొన్నారు.

కుంభమేళాకు తరలిన భక్తులు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమం నుంచి ఆశ్రమ వ్యవస్థాపకులు మంగిరాములు మహారాజ్ ఆధ్వర్యంలో భక్త బృందం శుక్రవారం కుంభమేళా ప్రయాగరాజ్‌కు బయలుదేరారు. భక్తులకు తనవంతుగా అల్పాహారాన్ని అందిస్తామని మంగిరాములు తెలిపారు.

ఓవరాల్ చాంపియన్ పడగల్



వేల్పూర్: మండలం కేంద్రంలో ఇటీవల నిర్వహించిన ప్రాథమిక పాఠశాలల క్రీడలలో పడగల్ ప్రైమరీస్కూలు విద్యార్థులు ఆరు బహుమతులు గెలిచి ఓవరాల్ చాంపియన్‌గా నిలిచారు. ఈసందర్భంగా శుక్రవారం పడగల్‌లో వారు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, విద్యార్థులను అభినందించారు. హెచ్ఎం సరోజిని, ఉపాధ్యాయులు శంకర్, రాకేశ్, నాగరాజు,ప్రవీన్,అజయ్, రేణుక,భార్గవి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

వేల్పూర్: మండలంలోని రామన్నపేట్ వీడీసీ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుమ్ముల కిషన్, ఉపాధ్యక్షుడిగా రాజారపు రాజేశ్వర్, కోశాధికారిగా పిప్పెర లింబాద్రి, విద్యుత్ సబ్‌స్టేషన్ అధ్యక్షుడిగా ఎలుక హరీష్‌గౌడ్‌ను ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

అవార్డుల ప్రదానం

వేల్పూర్: వేల్పూర్‌లో శుక్రవారం పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి, సన్మానించారు. నూతనంగా ఎన్నికైన పీఆర్టీయూ నాయకులను సన్మానించారు. బోడ దేవానందం, సివి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు చోరీ

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామ పరిధిలోని వ్యవసాయ బోరుబావి మోటార్ల విద్యుత్ తీగలను దుండగులు గురువారం రాత్రి ఎత్తుకెళ్లారని రైతులు తెలిపారు. వారం రోజుల వ్యవధిలో ఇది రెండో ఘటన అని, సుమారు 35 మోటార్లకు సంబంధించిన రూ.40 వేల విలువైన విద్యుత్ తీగలను దుండగులు ఎత్తుకెళ్లారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇసుక డంప్ స్వాధీనం

రుద్రూర్ : పొతంగల్ మండల శివారులోని మంజీర బ్రిడ్జి దాటిన తరువాత అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను శుక్రవారం రాత్రి రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మంజీర నుంచి ఇసుక తరలించి సమీపంలో డంప్ చేస్తున్నారనే సమాచారం మేరకు ఇన్‌చార్జి తహసీల్దార్ సురేందర్ నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు దాడి చేసి డంప్‌ను సీజ్ చేశారు.